క్లుప్తంగా

నామినేషన్‌కు తరలిరావాలి

దురాజ్‌పల్లి : సూర్యాపేట నియోజకవర్గంలో అవినీతి రహిత పాలనకు, సుపరిపాలన అందించడానికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేస్తున్నానని బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక సోదరులు, యువత, విద్యార్థి, నిరుద్యోగ మిత్రులు వేలాదిగా తరలిరావాలని కోరారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

అర్వపల్లి : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని అర్వపల్లి విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ మేనేజర్ పులిజాల వేణుగోపాల్‌రావు, ప్రధానోపాధ్యాయుడు అనంతోజు వీరాచారి అన్నారు. గురువారం పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్‌గౌడ్, రమేష్, అర్జున్, బద్రి, చంద్రమౌళి పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చుకు విరాళం



ఎమ్మెల్యే కిషోర్‌కు విరాళం ఇస్తున్న చిన్నారి

తుంగతుర్తి : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా మండల కేంద్రానికి చెందిన గునగంటి సంతోష్ సింధూజా దంపతుల కుమార్తె సేహాన్సీ ఎమ్మెల్యే ఎన్నికల ఖర్చుల నిమిత్తం రూ. 13,116లను విరాళంగా అందజేశారు. ఎమ్మెల్యే కిషోర్ ఆ చిన్నారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు యుగేందర్‌రావు, ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పులుసు యాదగిరి, ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్ పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు ఘన సన్మానం

అర్వపల్లి : అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి బదిలీపై బాలెంల హెచ్‌ఎంగా వెళ్లిన జిల్లా ప్రసాద్‌ను గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎంగా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంఖ్య 500 మందికి చేరడానికి హెచ్‌ఎం ఎంతో కృషిచేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సీహెచ్.నర్సయ్య, ఉపాధ్యాయులు సంధ్యారాణి, మధూకర్, విమలమ్మ, గోపాల్, పురుషోత్తం, శ్రీరాములు, శ్రీధర్, గురుప్రసాద్, పుష్పావతి, ఎల్.రవి, శ్రీనివాస్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఆర్ తరఫున పూజలు



పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అర్వపల్లి : సూర్యాపేటలో ఎమ్మెల్యేగా నామినేషన్ వేసిన మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి తరఫున అర్వపల్లిలోని ఆలయంలో దేవస్థానం మాజీ చైర్మన్ బైరబోయిన సైదులు, కాంగ్రెస్ నాయకుడు బైరబోయిన మహరాజు గురువారం ప్రత్యేక పూజలు చేయించారు. దామోదర్‌రెడ్డి ఎమ్మెల్యేగా నామినేషన్ వేసే ముందు ప్రతిసారి స్థానిక దేవాలయానికి వచ్చి పూజలు చేసి నామినేషన్ వేయడం ఆయనకు సెంటిమెంట్. కాగా ఈసారి కొన్ని అనివార్య కారణాలచే దామోదర్‌రెడ్డి రాలేకపోయారు. కాంగ్రెస్ నాయకులతో పూజలు చేయించారు.

ఎన్నికలపై అవగాహన



మాట్లాడుతున్న ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : రామన్నగూడెం, కందగట్ల గ్రామాల్లో ఎన్నికల నియావళిపై పోలీసు కళాబృందం గురువారం ప్రజలకు అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి మాట్లాడారు. క్షణికా వేశానికి గురై గొడవలు పెట్టుకోవద్దని, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరి ష్కారం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

బీజేపీని గెలిపించాలి

దురాజ్‌పల్లి : సూర్యాపేటలో భారతీయ జనతా పార్టీ గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు సతీమణి లక్ష్మి కోరారు. గురువారం పట్టణంలోని 19వ వార్డులో ఇంటింటి ప్రచారం ని ర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకారపు పరిపూర్ణచారి, ఉష, కౌన్సిలర్లు పలస మహాలక్ష్మి, సలిగంటి సరిత, జిల్లా నాయకురాలు పోలోజు మౌనిక, తుక్కని జ్యోతి పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న సంకినేని లక్ష్మి

భారీగా నామినేషన్లు దాఖలు



సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ వేస్తున్న పటేల్ రమేష్ రెడ్డి



భానుపురి : బీజేపీ అభ్యర్థి సంకినేని తరఫున నామినేషన్ వేస్తున్న ఆ పార్టీ నాయకులు



సూర్యాపేటలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న బొల్ల కరుణాకర్



సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ వేసిన ముషం రవికుమార్



సూర్యాపేటలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న కొత్తపల్లి రేణుక



సూర్యాపేటలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న వట్టె రేణుక

భానుపురి : సూర్యాపేట ఆర్వో పరిధిలో గురువారం నామినేషన్ల జోరు సాగింది. ఒక్కరోజులోనే 14 మంది అభ్యర్థులు 15 సెట్ల నామినేషన్లను రిటర్నింగ్ అధికారి కె.వీరబ్రహ్మాచారికి అందించారు. బీఆర్‌ఎస్ పార్టీ తరఫున గుంటకండ్ల జగదీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరఫున రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి, ముశం రవికుమార్‌లు తమ నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందించారు. భారతీయ జనతా పార్టీ నుంచి సంకినేని వెంకటేశ్వర్‌రావు తరఫున ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోటగిరి రాధాకృష్ణ, ధర్మసమాజ్ పార్టీ తరఫున చెరుకు కిరణ్ కుమార్, మచ్చ వీర కుమారి, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి వట్టె జానయ్య తరఫున గండూరి రమేష్‌లు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ఒగ్గు వెంకన్న, బొల్ల కరుణాకర్, బండారు నాగరాజు, కొత్తపల్లి రేణుక, నారాయణదాసు నరసింహాచారి, వట్టె రేణుకలు నామినేషన్ వేశారు.

బీఆర్‌ఎస్ నాయకుల ర్యాలీ

సూర్యాపేట రూరల్ : మంత్రి, సూర్యాపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్ రెడ్డి, నార్మల్ జిల్లా డైరెక్టర్ చల్లా సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం వివిధ పార్టీల నుంచి భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. 14 మంది అభ్యర్థులు 17 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, భారతీయ జనతా పార్టీ తరఫున కడియం రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ తరఫున భాషపంగు భాస్కర్, డాక్టర్ వడ్డేపల్లి రవి, మోత్కుపల్లి నర్సింహులు, మందుల సామేల్, కొండేటి మల్లయ్య, ఇండియా ప్రజా బంధు పార్టీ తరఫున కడియం ని, ధర్మ సమాజ్ పార్టీ తరఫున దాసరి బాలస్వామి, బహుజన్ రిపబ్లికన్ సోషలిస్టు పార్టీ తరఫున సిరిపంగి నర్సింహ, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ఊడుగు సిద్ధార్థ, సిరిపంగి అరవిందకుమార్, యాతాకుల శేఖర్, తెలంగాణ రిపబ్లిక్ పార్టీ తరఫున గోల్ల కిరణ్‌కుమార్ నామినేషన్‌లు దాఖలు చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ తరఫున జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరిరెడ్డి, రమణారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేస్తున్న వడ్డెపల్లి రవి



తుంగతుర్తిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్ తరఫున నామినేషన్ వేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక



తుంగతుర్తిలో కాంగ్రెస్ తరఫున నామినేషన్ వేస్తున్న భాషపంగు భాస్కర్

అసమర్థ పాలనకు కర్ణాటకే నిదర్శనం

- మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



మోదిన్‌పురంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న మంత్రి జగదీష్ రెడ్డి

చివ్వెంల : కాంగ్రెస అసమర్థ పాలనకు కర్ణాటక రాష్ట్రమే నిదర్శనమని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి మండల పరిధిలోని మోదిన్‌పురం గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 65 సంవత్సరాల పాటు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు కనీస వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఆ పార్టీ నేతలు అబద్ధపు మాటలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ఇచ్చిన మేనిఫెస్టో అమలు చేసిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీదే అన్నారు. ఓటు అనేది మన జీవితాలు బాగుచేసే ఆయుధమని, దానిని సరైన వారికి వెయ్యకపోతే మన చేజేతులా నాశనం చేసుకోవడమే అన్నారు. కుటుంబంలో ఇంటి పెద్దగా ఆలోచించి ఎవరికి ఏమి కావాలో ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు. దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ రైతు బంధు, రైతు బీమా, 24 గంటల విద్యుత్, కల్యాణ లక్ష్మి, వంటి పథకాలు లేవన్నారు. వారి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో నేటికీ ఇచ్చేది రూ.400 పెన్షన్ మాత్రమే అన్నారు. అన్ని పథకాల్లో దేశంలో తెలంగాణ నెంబర్‌వన్ అన్నారు. బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ఆసరా పెన్షన్ రూ.5 వేలు, దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలు ఇస్తామని, అదే విధంగా డ్రైపోర్టు, పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు ఒరిగేదేమి లేదన్నారు. వారి పాలనలో కుర్చీల కోసం కొట్లాట మాత్రమే ఉంటుందన్నారు. మూడవ సారి గెలిపిస్తే అనుకున్న పద్ధతిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జీవన్‌రెడ్డి, ఎంపీపీ కుమారి బాబు నాయక్, జెడ్పీటీసీ సంజీవ్ నాయక్, ఎంపీటీసీ రమేష్ రెడ్డి, సర్పంచ్ జనార్దన్ రెడ్డి, ఉట్కూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లిలో మంత్రి, ఎమ్మెల్యే పూజలు



అర్వపల్లి : మంత్రి, ఎమ్మెల్యేలను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



అర్వపల్లి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఇద్దరి బీఫాంలకు కూడా పూజలు చేయించుకున్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి ఆనవాయితీగా, ఎమ్మెల్యే కిషోర్ సెంటిమెంట్‌గా నామినేషన్లకు ముందు పూజలు చేశారు. కాగా మంత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మార్కెట్ ఛైర్మన్ కె.స్రవంతిసతీష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్, పందిరి యుగంధర్, సర్పంచ్ బి.సునీతారామలింగయ్య, ఎంపీటీసీ కె.పద్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ పి.ప్రభాకర్, జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, బొద్దు రామలింగయ్యయాదవ్, కడారి నరేష్, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి, ఎమ్మెల్యేలకు గజమాలతో సన్మానం

మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌లను గురువారం అర్వపల్లిలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ ఎన్నికల్లో ఇద్దరూ హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆలయంలో పూజలు చేశారు.

అర్వపల్లి ఆలయంలో కిషోర్ పూజలు చేసి..

తుంగతుర్తి అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ వేయడానికి ముందు బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ తన సెంటిమెంట్ ప్రకారం గతంలో మాదిరిగానే ఈసారి కూడా అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి గురువారం బీఫాంతో వచ్చి పూజలు చేశారు. అనంతరం తుంగతుర్తిలో నామినేషన్ వేయడానికి వెళ్లారు. గతంలో 2014, 2018 ఎన్నికల్లో కూడా ఇక్కడి ఆలయానికి బీఫాంతో వచ్చి పూజలు చేసి నామినేషన్ వేశారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా అదే సెంటిమెంట్‌ను పాటించారు. కాగా గత రెండు ఎన్నికల్లోను నామినేషన్ దాఖలు సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ తనకు అత్యంత సన్నిహితంగా ఉండే జాజిరెడ్డిగూడెం జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్‌చే కలిసి వెళ్లి అభ్యర్థిత్వాన్ని బలపర్చారు. ఈసారి కూడా అలాగే దావుల వీరప్రసాద్ కిషోర్ అభ్యర్థిత్వాన్ని బలపర్చారు. గతంలో మాదిరిగానే సాదాసీదాగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. గతంలో తమకు కలిసి వచ్చిన పద్ధతినే కిషోర్ ఈసారి కూడా పాటించారు.

కాంగ్రెస్‌లో వర్గ పోరు, బీఆర్‌ఎస్‌లో అవినీతి



సూర్యాపేటలో ప్రచారం నిర్వహిస్తున్న సంకినేని



బీజేపీలో చేరుతున్న పలు పార్టీల నాయకులు

దురాజ్‌పల్లి : సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో వర్గ పోరు, బీఆర్‌ఎస్‌లో అవినీతి పోరు కొనసాగుతోందని బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. 5వ వార్డు దురాజ్‌పల్లి, 43వ వార్డు నెహ్రూనగర్‌కు చెందిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు బీజేపీలో చేరారు. అనంతరం సంకినేని మాట్లాడుతూ తనను గెలిపిస్తే సూర్యాపేటలో అవినీతి రహిత పాలన అందిస్తానని అన్నారు. కేంద్రంతో మాట్లాడి



దురాజ్‌పల్లి : బీజేపీలో చేరుతున్న నాయకులు

సూర్యాపేటకు రైల్వే మార్గాన్ని సాధిస్తానన్నారు. బీజేపీని నమ్ముకుని పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో బత్తుల సైదులు, ధరావత్ శివతో పాటు సుమారు 50 మంది ఉన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి పలస మల్సూర్ గౌడ్, అయితగాని జానయ్య గౌడ్, మద్దెబోయిన శ్రీనివాస్, వాజిద్ మియా, మీర్ సికందర్, వలపట్ల మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

బీఆర్‌ఎస్‌కు చెందిన జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్లు రంగినేని లక్ష్మణరావు ఉమ, తెలంగాణ వైఎస్సార్ సీపీ సూర్యాపేట జిల్లా మైనార్టీ అధ్యక్షుడు రెహమద్ బాబాలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సేవ చేసే అవకాశం



సూర్యాపేటలో ర్యాలీగా వెళ్తున్న దామోదర్‌రెడ్డి

సూర్యాపేట : కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు సేవ చేసే అవకాశం లభిస్తుందని మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను స్థానిక ఆర్వోకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సూర్యాపేట ప్రజలు, కార్యకర్తలను చూస్తే తనకు గర్వంగా ఉందని అన్నారు. తన నామినేషన్‌కు కార్యకర్తలకు పిలవకున్నా స్వచ్ఛందంగా తరలిరావడం ఆనందంగా ఉందన్నారు. తన చివరిశ్వాస వరకు పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ ప్రాంత రైతులకు గోదావరి నీళ్లు ఇవ్వాలని అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిని కోరినట్లు తెలిపారు. అన్నట్లుగానే వైఎస్ జలయజ్ఞంలో భాగంగా ఎస్సారెస్పీ కాలువలను తవ్వించి నీటిని అందించారని అన్నారు. ఆ కాలువల్లో ప్రస్తుతం కంపచెట్లను తొలగించిన నాయకులు నీళ్లకు హారతులిచ్చి మేమే తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ఎప్పుడూ ప్రజలకు చేయగలిగిందే చెబుతుందని అన్నారు. ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్‌కు వచ్చే సందర్భంగా కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.

విశ్వరూప మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ



సమావేశంలో మాట్లాడుతున్న అంజయ్యమాదిగ

భానుపురి : ఈనెల 11వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు జిల్లా నుంచి వేలాదిగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ తురుకంటి అంజయ్య మాదిగ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఎలాగైనా ప్రవేశపెట్టించాలన్న ఆశతో మందకృష్ణ మాదిగ భారీ ఎత్తున విశ్వరూప మహాసభ ఏర్పాటు చేశారని, ఈ సభకు దేశ ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించారని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుద్దేటి ఎల్లయ్య మాదిగ, చింతలపాటి చిన్న శ్రీరాములు, జిల్లా కోఇన్‌చార్జి ముల్కలపెల్లి రవి, జిల్లా అధ్యక్షుడు చింత వినయ్, రాష్ట్ర నాయకులు బోడ శ్రీరాములు, ఎర్ర వీరస్వామి, పుట్టల మల్లేష్, మారేపల్లి సావిత్ర, రాజేశ్వరి, చింత సతీష్, మేడి కృష్ణ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 11న నిర్వహించే మాదిగ విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, మండల ఇన్‌చార్జ్ కొండేటి గోపి కోరారు. గురువారం మండల కేంద్రంలో బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏబీసీడీ వర్గీకరణ సాధన కోసం నిర్వహించే మహాసభకు ప్రధాని నరేంద్రమోదీ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగారపు నాగార్జున, ప్రధాన కార్యదర్శి ఒగ్గు ప్రవీణ్, నాయకులు ఒగ్గు శ్రీనివాస్, ఆనంద్, వెంకన్న, రామలింగం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : నవంబర్ 11న హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా నాయకుడు కందుకూరి సోమన్న కోరారు. గురువారం తిరుమలగిరిలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కందుకూరి శ్రీను, వేముల వెంకన్న, దుప్పల్లి అబ్బాస్, సోమేష్, సృజన్‌కుమార్, ప్రభాకర్, రవి, హరీష్, కళ్యాణ్, రామకృష్ణ పాల్గొన్నారు.

బాప్టిస్ట్ వార్షికోత్సవాలు

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండలం దూపహాడ్ గ్రామంలోని ఎల్‌జేఆర్ మెమోరియల్ బాప్టిస్ట్ సంఘం 27వ వార్షికోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు. వట్టె జానయ్య యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందాలని చర్చి పాస్టర్ ఇమానియేల్ ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు గండూరి కృపాకర్, కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి, లింగానాయక్, కుంభం నాగరాజు, పాస్టర్ నన్నెపంగ సైదులు, ఇజ్రాయిల్, రవి, శ్యామసన్, సేవియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలి

- తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్



తుంగతుర్తిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



తుంగతుర్తి రామాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కిషోర్

తుంగతుర్తి : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి గెలిపించి కేసీఆర్‌ను సీఎం చేయాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీపట్టాభిరామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. మరోసారి ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడుతానన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం కాళేశ్వరం జలాలను ఎస్సారెస్పీ కాలువల ద్వారా రెండు పంటలకు నిరంతరాయంగా విడుదల చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతోపాటు అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, హరితహారం, వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు ఏర్పాటు చేసి గ్రామాలను పట్టణాలకు దీటుగా మార్చామన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్‌రావు, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ స్రవంతి, ఎంపీపీలు కళావతి, గుండగాని కవిత రాములు గౌడ్, కూరం మణి, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జెడ్పీటీసీ వీరప్రసాద్, రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీతోనే అవినీతి రహిత పాలన



తుంగతుర్తిలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి

తిరుమలగిరి : అవినీతి రహిత పాలన భారతీయ జనతా పార్టీకే సాధ్యమని కేంద్ర ఐటీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. తిరుమలగిరిలో భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య, నాయకులు కాప రవికుమార్, మల్లెపాక సాయిబాబా, ధీన్‌దయాళ్, యాదగిరి, వెంకన్న, సుభాష్‌రెడ్డి, జ్యోతి పాల్గొన్నారు.

తుంగతుర్తి : రాష్ట్రంలో కుటుంబ పాలనను అంతం చేయాలని కేంద్ర ఐటీ కమ్యూనికేషన్ శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య నామినేషన్ కార్యక్రమం అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అన్నారం, సంగెం, గుడితండాలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్యగౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి, నాయకుడు రవీందర్ రావు, సాయిబాబ, కళ్యాణ్‌చందర్ పాల్గొన్నారు.

శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కేంద్ర మంత్రి పూజలు

అర్వపల్లి : కేంద్ర ఐటీశాఖ మంత్రి రాజీవ్‌చంద్రశేఖర్ గురువారం అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. తుంగతుర్తి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యతో కలిసి ఆలయంలో పూజలు చేశారు. అలాగే బీజేపీ ప్రచారాన్ని ప్రారంభించిన అనంతరం నామినేషన్ కార్యక్రమానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బి.భాగ్యారెడ్డి, కడియం కళ్యాణ్‌చందర్, కాపా రవికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, వంగూరి రమేష్, జిన్న అశ్విన్, మధూకర్, చిరంజీవి, బైరబోయిన నాగయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


కోదాడలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

అనంతగిరి : కోదాడలో కాంగ్రెస్ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని కాంగ్రెస్ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. లకారం గ్రామానికి చెందిన సుమారు 30 మంది గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ బుర్ర సుధారాణిపుల్లారెడ్డి ఆధ్వర్యంలో పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ప్రమోద్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వెంకటరెడ్డి, బాబునాయక్, జెడ్పీటీసీ ఉమ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

చివ్వెంల : జాతీయస్థాయి జూడో పోటీలకు మండల గురుకుల పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పుండరికచారి తెలిపారు. వరంగల్ పట్టణంలో ఈనెల 3 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించిన అండర్-14 జూడో విభాగంగా పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి బి.ఉమేష్ గోల్డ్‌మెడల్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అదే విధంగా పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి సీహెచ్.వరుణ్ కాంస్య పథకం సాధించారని తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు అభినందించారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు జమ్ము కశ్మీర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాడని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

అర్వపల్లి : తిమ్మాపురంలో వివిధ పార్టీల నుంచి 50 మంది నాయకులు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య, ఉపసర్పంచ్ బుడిగె వెంకన్న ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బొల్లం నాగరాజు, ఈర్ల నవీన్, గంగరాజు, సన్ని, బి.నరేష్, సాయి, కె.మహేష్, సతీష్, బి.మహేందర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బింగి బాలరాజు, బొల్లం వెంకన్న, శ్యాం, కోటేష్, నరేష్, ఉజిత్, లింగయ్య, రాము, సోనయ్య, గంగరాజు, సైదులు పాల్గొన్నారు.